


# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 23 | జూన్ | 2025 పేజీలు 5


## కార్మిక హక్కుల రక్షణ కోసం బలమైన ఉద్యమాలు




ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ ప్రొ.లింబాద్రి

2



# ఇబ్బందులెన్ని ఎదురైనా 'సంక్షేమ'ం ఆగదు

- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ స్పష్టీకరణ
- 572 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- 261 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల అందజేత

3

# ఎమ్మెల్యేకు వినతి

ఇందల్వాయి, మండల ప్రజా జ్యోతి ఇందల్వాయి మండల కేంద్రానికి చెందిన వర్కింగ్ జర్నలిస్టులు ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి క్యాంపు కార్యాలయంలో కలిసి తమకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నుండి ఇందల్వాయి మండలం కొత్తగా కావడంతో గత పది సంవత్సరాలుగా జర్నలిస్టులుగా పనిచేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ రెండో విడత లో తప్పనిసరిగా ఇంటి స్థలాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇందల్వాయి మండల వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షులు నీరడి గంగాధర్, సంయుక్త కార్యదర్శి పాశం నరసయ్య, ఉపాధ్యక్షులు శ్రీపతి జితేందర్,రాకేష్, జెగ్గ రాములు, మెండే అశోక్, పాల్గొన్నారు.





## నో ప్లాస్టిక్ తో గెట్ టుగెదర్



నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి జూన్ 22 : నిజామాబాద్ కాకతీయ జూనియర్ కళాశాల 2002 2004 సిఇసి బ్యాచ్ విద్యార్థులు నో ప్లాస్టిక్ తో గెట్ టుగెదర్ ఏర్పాటు చేసుకున్నారు...ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ వాడకుండా మోదుగ ఆకులు తో తయారుచేసిన ప్లేట్స్ జొన్న వ్యర్థాలతో తయారు చేసిన గ్లాసెస్ మరియు బ్యానర్ ప్లాస్టిక్ తో కాకుండా క్లాత్ బ్యానర్ ఇలా పర్యావరణానికి హాని కలిగించకుండా విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## షబ్బీర్ అలీ, మహేశ్ కుమార్ లతో భేటీ అయిన కలెక్టర్

నిజామాబాద్, ప్రజాజ్యోతి, జూన్ 22 : నిజామాబాద్ నగరంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనేందుకు ఆదివారం జిల్లా కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, శాసన మండలి సభ్యులు బి. మహేశ్ కుమార్ గౌడ్ లతో జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి భేటీ అయ్యారు. రోడ్లు – భవనాల శాఖ అతిథి గృహం వద్ద వారికి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లతో కలెక్టర్ భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు. జిల్లా ప్రగతికి చేపట్టాల్సిన చర్యలు, కొత్త పరిశ్రమల స్థాపనకు అందుబాటులో ఉన్న అవకాశాలు తదితర విషయాలపై పరస్పరం తమ అభిప్రాయాలు పంచుకున్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికార యంత్రాంగం చేపట్టే కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందేలా చూస్తామని షబ్బీర్ అలీ, మహేశ్ కుమార్ గౌడ్ లు తెలిపారు. ఈ భేటీలో రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు, సహకార యునియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ చైర్మన్ దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.





## కార్మిక హక్కుల రక్షణ కోసం బలమైన ఉద్యమాలు నిర్మించాలి

ప్రొ.లింబాద్రి, ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్

నిజామాబాద్ అర్బన్, ప్రజా జ్యోతి, జూన్ 22 :ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీ యు సి ఐ) తెలంగాణ రాష్ట్ర మహాసభల్లో భాగంగా నగరంలోని ఆర్. ఎన్ ఫంక్షన్ హాల్ లో ప్రతినిధుల సభ జరిగింది. ముందుగా టీయూసీఐ జెండాను రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్, మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ లింబాద్రి ప్రారంభ ఉపన్యాసం చేస్తూ పోరాటాల వల్లనే హక్కులు దక్కుతాయని, కార్మిక హక్కుల రక్షణ కోసం బలమైన ఉద్యమాలు నిర్మించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్పొరేట్ కంపెనీలే కాకుండా ప్రభుత్వాలు సైతం శ్రమదోపిడికి పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని గుర్తు చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, ఒక గొప్ప సమాజ నిర్మాణం కోసం ఈ మహాసభల వేదికగా చర్చ జరగాలని, ఆ వైపుగా భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.సామ్రాజ్యవాద శక్తులతో మతోన్మాద శక్తులు కలిసి దేశాన్ని పీడిస్తున్నాయి. : టియుసిఐ ఆల్ ఇండియా అధ్యక్షులు అమ్రిష్ పటేల్, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వనమాల కృష్ణ, కే.సూర్యం లు మాట్లాడుతూకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరల పెరుగుదల, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజల పరిస్థితి దారుణంగా మారిందన్నారు. ప్రపంచాన్ని సామ్రాజ్యవాదం పీడిస్తుంటే, మన దేశాన్ని సామ్రాజ్యవాద శక్తులతో కలిసి మతోన్మాత శక్తులు పీడిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలస్తీనా గాజా, ఇరాన్ లపై ఇజ్రాయిల్, అమెరికా యుధోన్మాద దాడులను ఖండిస్తున్నామన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం భారత ప్రజల ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెడుతున్నదని ఆరోపించారు. మోడీ ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల్ని చైతన్యం చేస్తామన్నారు. దేశంలోని 40 కోట్ల మంది కార్మిక వర్గం మోడీ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా నిరసిస్తున్నదన్నారు. వచ్చేనెల 9న కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ద్వారా మోడీ ప్రభుత్వానికి కార్మిక శక్తిని తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్ ఎస్ఎల్ పద్మ, ఎం.హన్మేష్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు కే.రాజన్న, జీ.రామయ్య, సి. వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకన్న, రాజేశ్వర్, ముత్తెన్న, మల్లేష్ సత్యక్క, రమేష్, యాకుబ్ షావలి, వెంకట్, రెడ్డి, అశోక్, సాంబశివుడు, కిరణ్, ప్రసాద్, హనుమంతు, రాజు, దేవదానం, రామ్ లక్ష్మణ్ తదితరులు మరియు వివిధ జిల్లాల నుండి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.



## రూ.5.79 లక్షల సి ఏం రిలీఫ్ చెక్కుల పంపిణీ

నందిపేట్, జూన్ 22:నందిపేట్ మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న 11 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూ.5.79 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సుమయ ఫాతిమా, నాయిమ్ బేగం, చేపూర్ సుకన్య, అబ్దుల్ సమద్, షాహీన్ బేగం, వేముల నవదీప్, షేక్ రిజ్వానా, ఒడ్డే లక్ష్మి, అనంత్ సుజాత, అర్సపల్లి శ్రీను, ఎర్రం లసుంబాయి లాంటి 11 మందికి ఆరోగ్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంద మహిపాల్ మాట్లాడుతూ, “ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలి. సహాయం అవసరమైన వారికి అందించే బాధ్యత ప్రతి నాయకుడిపై ఉంది,” అని అన్నారు.ఈ కార్యక్రమంలో దమ్మాయి శ్రీను, జమీల్, నాగరాజ్, హైమద్, అఫ్జల్, కళా భోజన్న తదితరులు పాల్గొన్నారు.

## మురుగు కాల్వ శుభ్రం చేసిన సచివాలయ సిబ్బంది



కమ్మర్ పల్లి జూన్ 22,ప్రజా జ్యోతి. కమ్మర్ పల్లి మండల కేంద్రం లో రైల్వే బిడ్జ్ దగ్గర వున్నా మురికి కాల్వ ను,చెట్లను , మొక్కలను ఆదివారం రోజున సచివాలయ సిబ్బంది జేసీబీ సహాయం తో శుభ్రం చేశారు. శనివారం రోజున అధ్వానం గా మారిన మురికి కాల్వ, పట్టించు కొన్ని అధికారులు అనే కథనం ప్రజా జ్యోతి లో ప్రచురించడం వలన ఆదివారం రోజున అధికారులు కదిలి వచ్చారు. జేసీబీ, తో సిబ్బంది సూపర్ వైజారు రాముజీ. కుమార్ లు వచ్చి దగ్గర ఉండి చెత్త ను మొక్కలను తీసివేశారు. ఆదివారం సెలవు యినా సిబ్బంది పనిచేయడం గమనహర్గం. ఇలాంటి సిబ్బంది ని అధికారులు గురించవలసిన అవసరం ఎంత యినా వుంది.

## ఉచిత ఉపకరణాలు దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

బీర్కూర్ ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ జూన్ 22ప్రభుత్వం దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు ఉచితంగా అందించనుందని అర్హులైన దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలని దివ్యాంగుల హక్కుల సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుమ్మరి సాయిలు పేర్కొన్నారు మోటార్ వాహనాలు, బ్యాటరీ వీల్ చైర్, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్, బ్యాటరీ మినీ ఆటో హైబ్రిడ్ వీల్ చైర్, లాప్టాప్ ట్యాబ్, చరవానులు, ట్రై సైకిల్, సాధారణ వీల్ చైర్ మొదలగునవి ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది నిరుద్యోగులు పదవ తరగతి ఇంటర్ ఆపైన చదువుతున్న అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు TS OBMMS వెబ్సైట్లో ఈనెల 27 తారీకు వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు



# పద్మశాలి సంఘంలో కొత్త శకం

## రాజకీయ ప్రముఖుల సమక్షంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం!



నిజామాబాద్, జూన్ 22: నిజామాబాద్ పట్టణ నగర పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం నేడు బీఎల్ఎన్ గార్డెన్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. అధ్యక్షులుగా పెంట దత్తాద్రి, ప్రధాన కార్యదర్శిగా చౌటి భూమేశ్వర్ , కోశాధికారిగా మోర సాయిలు మరియు ఇతర కార్యవర్గ సభ్యులు ఈ వేడుకలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ శుభకార్యానికి రాజకీయ ప్రముఖులు, పద్మశాలి సంఘ సీనియర్ నాయకులు హాజరై, నూతన కార్యవర్గానికి తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

ముఖ్య అతిథుల సందడి

ఈ మహోత్సవానికి పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి, అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్ , నుడా చైర్మన్ కేశ వేణు వంటి ప్రముఖులు విచ్చేసి కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చారు.

మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ప్రమాణ స్వీకార పత్రాలు అందజేత రాజకీయ ప్రాతినిధ్యంపై ఉద్ఘాటన

నూతన కార్యవర్గానికి పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ప్రమాణ స్వీకార పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రంగంలోనైనా సమగ్ర అభివృద్ధి సాధించాలంటే రాజకీయ ప్రాతినిధ్యం అత్యంత కీలకం పద్మశాలి వర్గం రాజకీయంగా బలోపేతం అయితేనే అన్ని హక్కులను సాధించుకోగలరు. మీరు కేవలం మీ సంఘానికే కాదు, రాష్ట్ర రాజకీయాలలో కూడా క్రియాశీలక పాత్ర పోషించాలి. అందుకు కాంగ్రెస్ పార్టీ మీకు రాజకీయంగా అవకాశాలు ఇవ్వడానికి ఎల్లప్పుడూ ముందుంటుంది అని హామీ ఇచ్చారు.

పద్మశాలిల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అండ షబ్బీర్ అలీ

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, పద్మశాలి సమాజం రాజకీయంగా బలోపేతం కావాలన్న మీ ఆకాంక్ష మా కాంగ్రెస్ పార్టీకి అభినందనీయం. చేనేత కళాకారులుగా మీ నిబద్ధత, కష్టం ఈ దేశానికి స్ఫూర్తి. మీ సామాజిక, ఆర్థిక ఎదుగుదలకు రాజకీయ ప్రాతినిధ్యం అత్యంత కీలకం. అందుకే, టికెట్ల కేటాయింపులోనైనా, కార్పొరేషన్లు, బోర్డులు, ఇతర కీలక పదవులలోనైనా పద్మశాలి సోదర, సోదరీమణులను ముందు వరుసలో నిలబెట్టడానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుంది. మీ గొంతును ప్రభుత్వంలో బలంగా వినిపించి, మీ హక్కులను సాధించేందుకు మేము ఎప్పుడూ అండగా ఉంటాం.



## పార్టీకోసం కష్ట పడ్డ వారికే పదవులివ్వాలి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 22.కామారెడ్డి పట్టణంలోని షబ్బీర్ అలీ నివాసంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ నియోజకవర్గ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి వినతి పత్రం అందించిన జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఐరేనీ సందీప్ కుమార్కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటిందని అయినా కాంగ్రెస్ కార్యకర్తలలో ఆవేదన ఉన్నదని, పార్టీ కోసం కష్టపడ్డ వారికి పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు అదే విధంగా ఇందిరమ్మ ఇండ్ల లో కూడా నిరుపేద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.మొదటి నుండి పార్టీ జెండా మోసిన వారికి మాత్రమే పార్టీ పదవులు వస్తాయని, అర్హత ఉన్నవాళ్లము పార్టీ పదవుల కొరకు అప్లికేషన్ పెట్టుకున్నాము కావున మొదటి ప్రాధాన్యత పార్టీ కష్టకాలంలో ఉన్నవారికి ఇచ్చి పార్టీని సంస్థగతంగా బలోపేతం చేసేవారికి అవకాశాలు కల్పించాలని కోరారు. ఆనాడు అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి నాయకుడిగా ఉన్న నాపై వ్యక్తిగత దాడులకు దిగినా, కేసులు పెట్టిన, అక్రమ అరెస్టులు చేసిన తలొగ్గలేదన్నారు.ఇప్పటికైనా ప్రతి ఒక్కరినీ కలుపుకొని పోయే వ్యక్తిత్వం కలిగి ఉండీ పార్టీకి అధిష్టానం ఆదేశాలకు కట్టుబడి ఉండి పార్టీనీ ముందుకు తీసుకెళ్లే వారికి మాత్రమే పదవులు ఇవ్వాలి స్థానిక ఎన్నికల్లో అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## మాదిగ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి జూన్ 22:కామారెడ్డి లింగంపేట మండలం కోర్పోల్ గ్రామంలో ఎర్రోళ్ల చిన్న సాయిలు భార్య ఇంటి పని చేస్తుండగా ఇంటి పై నుండి కిందపడి కాలు విరిగిపోయి హాస్పిటల్లో చికిత్స కొరకు ఆర్థిక సహాయం అందజేత కోర్పోల్ గ్రామ మాదిగ సేవా సమితి సభ్యులు కర్రోళ్ల స్వామి, షేర్ పల్లి కృష్ణ, ఎర్రోళ్ల శ్రీకాంత్ , గుడివాల గంగారాం, దేవుని ప్రకాష్ గార్ల సమక్షంలో వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు



## ప్రజలకు ఇచ్చిన హామీల అమలు పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

బోధన్ జూన్ 22 (ప్రజాజ్యోతి)బోధన్ మండలంలోని పెంటకుర్ద్ గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ పేద ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించటం జరుగుతుందని అన్నారు. కొద్దిమంది కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు ప్రజాధనాన్ని కట్టబెడుతున్నారని అందువల్ల దేశంలో పేదరికం మరింత పెరుగుతుందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులకు నిధులను తగ్గించటం మూలంగా పేద ప్రజలు జీవించటమే గగనమైపోతుందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి పేదల ఎకౌంట్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తామని హామీ ఇచ్చి మూడోసారి అధికారంలోకి వచ్చిన పేదలను ఆదుకోవడంలో విఫలమయ్యారని అన్నారు. ప్రభుత్వ భూములను పేదలకు పంచకుండా పెద్దపెద్ద కంపెనీలకు కట్టబెడుతున్నారని అధికారంలోకి వచ్చిన తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట ఉండటానికి ఇల్లు ఇవ్వాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ వాటిని విస్మరిస్తున్నారని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని, పెన్షన్లను పెంచుతామని, అందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చి వాటిని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఫలితంగా పేదల బతుకుల్లో మార్పులు రావటం లేదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కష్టజీవులందరూ పేదలందరూ ఐక్యంగా ప్రభుత్వాలను నిలదీసి తమ హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం సిపిఎం పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరిన వారికి కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బోధన్ ఏరియా కార్యదర్శి శంకర్ గౌడ్, రూరల్ మండల కార్యదర్శి ఏషాల గంగాధర్, అదేవిధంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు రాములు, గ్రామ కార్యకర్తలు జయమ్మ, గంగమణి, గౌతమ్, గంగమణి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇబ్బందులెన్ని ఎదురైనా సంక్షేమం ఆగదే

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్

షాదీముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాలు అందజేత

నిజామాబాద్, ప్రజాజ్యోతి, జూన్ 22 : ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పేదల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరంతరంగా కొనసాగిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. నిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఆదివారం అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తాతో కలిసి 572 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అలాగే ఇంద్రపూర్ లోని నగర యాదవ సంఘంలో 261 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సభ్యులు షబ్బీర్ అలీ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున



అమలు చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వ అసంబద్ధ పాలన కారణంగా తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆక్షేపించారు. రూ. 7.50 లక్షల కోట్ల అప్పులపై తమ ప్రభుత్వం ప్రతి నెల రూ. 6500 వేల కోట్లు వడ్డీ కింద చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వెలిబుచ్చారు. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్, రూ. 500 లకే వంటగ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే కృతనిశ్చయంతో మొదటి విడతగా ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఇంటి స్థలాలు కలిగిన పేద కుటుంబాల వారు ముందుకు వస్తే, అర్హత కలిగిన వారందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. ఐదు లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోందని వివరించారు. ఇల్లు మంజూరు కోసం ప్రజలు ఎవరు కూడా దళారులను ఆశ్రయించవద్దని, ఎవ్వరికీ నయా పైసా ఇవ్వకూడదని సూచించారు. పార్టీలకు అతీతంగా, పూర్తి పారదర్శకంగా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు తప్పకుండా మంజూరు చేస్తామని భరోసా కల్పించారు. ప్రస్తుతం మంజూరీ పత్రాలు అందుకున్న లబ్దిదారులు ప్రభుత్వ తోడ్పాటుతో త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుని, సొంతింటి కలను సాకారం చేసుకోవాలని హితవు పలికారు. కాగా, నగరంలో సొంత స్థలాలు లేని నిరుపేదల కోసం ప్రభుత్వ పరంగా అన్ని వసతులతో కూడిన ఇందిరమ్మ కాలనీలు నిర్మించేందుకు అనువైన ప్రాంతాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా ఛైర్మన్ కేశ వేణు, రాష్ట్ర సహకార యునియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ చైర్మన్ దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.



# మహేష్ కుమార్ గౌడ్ ను సన్మానించిన షబ్బీర్ అలీ

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 22.నిజామాబాద్ నగరంలో జరిగే పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు వెళ్తూ కామారెడ్డి జిల్లా కార్యాలయంకామారెడ్డి పట్టణంలోని షబ్బీర్ అలీ నివాసంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను సోమవారం సన్మానించారు. మరియు కామారెడ్డి నియోజకవర్గ ముఖ్య నాయకులతో అల్పాహార విందులో పాల్గొని స్థానిక ఎన్నికల కోసం పార్టీ బలోపేతం గురించి దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్చము ఇచ్చి శాలువాతో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నిజాంసాగర్ జూన్ 22 ప్రజా జ్యోతికామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం 2009-10 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో జరిగిన కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ పూర్వ విద్యార్థులను చూసి గురువులు ఆనందించారు. జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. 16 ఏళ్ల తర్వాత అందరం ఒకచోట కలుసుకోవడం ఎంతగానో ఆనందంగా ఉందని వారు అన్నారు. అనంతరం విద్యా బుద్ధులు నేర్పిన గురువులను జ్ఞాపిక అందజేసి సన్మానించారు.

# నిజాంసాగర్ ప్రాజెక్టులో తగ్గుతున్న నీరు

నిజాంసాగర్ జూన్ 22 ప్రజా జ్యోతికామారెడ్డి జిల్లాలో ఉన్న నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి అలీసాగర్ ప్రాజెక్టుకు ఆదివారం నీటి విడుదల కొనసాగుతున్నట్లు ప్రాజెక్టు ఈఈ సోలేమాన్ తెలిపారు. నిజామాబాద్, బోధన్ పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలకు తాగునీటి కోసం ప్రధాన కాలువ ద్వారా 1,516 క్యూసెక్కులు విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రాజెక్టులో మరో 143 క్యూసెక్కుల నీరు ఆవిరైందన్నారు. ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటి మట్టం 17.802 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 5.567 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టులో నీరు తక్కువగా ఉన్నందున డిస్ట్రిబ్యూటర్ కాలువలు నుండి వ్యవసాయనికి వినియోగించకూడదని ఆయన సూచించారు. నేటి కాలువలోకి పశువులను, పశుకాపరులు దిగరా దిగరాదన్నారు.



# విద్యుత్ షాక్ తగిలి గిరిజన యువకుడి మృతి



ఎల్లారెడ్డి, జూన్ 22,(ప్రజా జ్యోతి)విద్యుత్ షాక్ తగిలి ఓ గిరిజన యువకుడు మృతి చెందిన సంఘటన, ఆదివారం ఎల్లారెడ్డి మండలం తిమ్మాపూర్ తండాలో చోటు చేసుకుంది. తండా వాసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....తిమ్మాపూర్ తండాకు చెందిన నేనావత్ రవి కుమార్ (32), ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేసుకుంటూ... బేస్మెంట్ సిమెంట్ పనులకు నీటిని పట్టడానికి సింగిల్ ఫేజ్ మోటార్ ఆన్ చేసేందుకు స్విచ్ వేయడంతో విద్యుత్ విద్యుత్ షాక్ తగిలి అక్కడ కక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య మంజుల ఇద్దరు ఆడపిల్లలు, ఒక బాబు ఉన్నాడని తండవాసులు తెలిపారు.



# నాణ్యమైన విద్యుత్ అందించడానికే విద్యుత్ మరమ్మతులు

## ఏఈ పవన్ కుమార్

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 22 ప్రజలకు నిరంతరం, నాణ్యమైన విద్యుత్ అందించడానికే విద్యుత్ మరమ్మతులు చేపట్టినట్లు పెద్ద కొడప్ గల్ విద్యుత్ ఎఈ పవన్ కుమార్ అన్నారు.పెద్ద కొడప్ గల్ గ్రామ శివారులో 33 కెవి లైన్ ఏబి స్విచ్ బిగించడం జరిగిందని తెలిపారు. పెద్ద కోడపగల్ మరియు శివపూర్ సబ్ స్టేషన్ లకు నిరంతర విద్యుత్ ఇవ్వడానికి అవకాశం ఉన్నపటికీ గతంలో ఏబి స్విచ్ లేకపోవడం వల్ల బిచ్కుంద నుంచి ఏ చిన్న సమస్య వచ్చినా బిచ్కుంద మరియు పెద్ద కొడప్ గల్ లైన్ కు అంతరయం వచ్చేదని, ఇప్పుడు ఏబి స్విచ్ పెద్ద కొడప్ గల్ లో బిగించడం వల్ల తాత్కాలికంగా విద్యుత్తును బిచ్కుంద మరియు పిట్లం నుంచి తీసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు.ఈ పని పూర్తి చేయడానికి సహకరించిన విద్యుత్ వినియోగదారులు అందరికీ ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో లైన్ వినోద్,మెన్ కాశీరం, రాజేష్ పాలొగొన్నారు.




# వ్యాపార సంస్థలుగా మారిన ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు

**విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్.**

కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ జూన్ 22.కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం విద్యార్థి సేన ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థి సేన నాయకుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి, విద్యార్థుల తల్లిదండ్రులపై భారీ ఆర్థిక భారం మోపుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, పాఠశాలలు బలవంతంగా పుస్తకాలు, యూనిఫారాలు, స్టేషనరీ వస్తువులు తమ సరఫరాదారుల నుంచి కొనుగోలు చేయించేందుకు తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నాయని తెలిపారు. ప్రవేశ రుసుములు, వార్షిక ఫీజులు, యాక్టివిటీ ఫీజులు, ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు తదితర వివిధ పేర్లలో వేలాది రూపాయల వసూలు చేయడం వల్ల మధ్యతరగతి మరియు పేద కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక సమస్యలతోనూ, విద్య నుండి దూరమవుతున్నారని పేర్కొన్నారు.పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కూడా లేవని, పిల్లల కోసం ప్లేగ్రౌండ్, శుభ్రత, మౌలిక సౌకర్యాలు లేకుండా నడుస్తున్నట్టు పేర్కొన్నారు. కొన్ని పాఠశాలలు ప్రభుత్వం నుండి ఎటువంటి గుర్తింపులు లేకుండా అక్రమంగా నడుస్తున్నాయని, ఇది విద్యా ప్రమాణాలను, పిల్లల భవిష్యత్తును ముప్పులో పెట్టుతోందని హెచ్చరించారు. విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాధికారి (డీఈవో)వెంటనే స్పందించి, ఈ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో విద్యార్థి సేన తరుపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు మధు గుమ్ముల, అమన్, ఇక్క శ్రీనివాస్,కరణ్, శ్రీకాంత్, సురేష్,ప్రవీణ్, అనిల్, బెనిన్, మరియు తదితరులు పాల్గొన్నారు.



# పేకాట స్థావరం పై దాడి 9 మంది అరెస్ట్

*** 40,990 నగదు స్వాధీనం**

నిజాంసాగర్ జూన్ 22 ప్రజా జ్యోతికామారెడ్డి జిల్లా నిజాంసాగర్ ప్రాజెక్ట్ 12 గేట్ల సమీపంలో పేకాట ఆడుతున్న 9 మంది పేకాట రాయుళ్లను పట్టుకున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు. పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో దాడి చేసే వారి నుండి రూ.40,990 నగదు, 7 మొబైల్ ఫోన్లు, ఒక తవేరా వాహనం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులు నిజాంబాద్ జిల్లా కోటగిరికి చెందిన వారిగా గుర్తించారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



# పేకాట స్థావరం పై దాడి .. 12 మందిపై కేసు నమోదు

**12740 నగదు ... 9 ఫోన్లు స్వాధీనం**

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 22పెద్ద కొడపగల్ మండలములోని వడ్లం శమిగ్రామములో పేకాట ఆడుతున్న 12 మంది పేకాట రాయుళ్లను పట్టుకుకొని కేస్ నమోదు చేశాము అని ఎస్సె మహేందర్ తెలిపారు. పేకాట ఆడుతున్నరని సమాచారంతో దాడి చేసే వారి నుండి రూ.12740,నగదు, 9 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

# రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

**ఎస్సై మహేందర్**

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 22వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలు పాటించాలి అని పెద్ద కొడపగల్ ఎస్సై మహేందర్ అన్నారు. పెద్ద కొడపగల్ మండలములోని జాతీయ రహదారి 161లో ఆదివారం ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేశారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనదారులకు సూచించారు. వాహనానికి సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించుకొని వాహనాలను నడపాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి వాహనాలను నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామనీ అన్నారు. ఈ కార్యక్రమములో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు




# ఆర్టిఐ పై పారదర్శకత ఉండాలి

**సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్**






బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 22. సమాచార హక్కు చట్టం అమలుపై ప్రభుత్వానికి పారదర్శకత, అధికారులు జవాబుదారిగా ఉండాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని బషీర్ బాగ్ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి 33 జిల్లాల నుంచి ఆర్టిఐ సాధన కమిటీ సభ్యులు విచ్చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటుందన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చింతల రాఘవేంధర్ ముదిరాజ్, రాష్ట్ర కన్వీనర్ కిఫ్ఫాయాత్ అలీ, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ దిలీప్ రావ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపీనాథ్ కట్టెకోల, రాష్ట్ర కార్యదర్శి చింతల క్రిష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు వై కార్తీక్ రెడ్డి, బి లక్ష్మణ్, ఆర్ లక్ష్మణ్, వి గణేష్, వి శ్రవణ్ కుమార్, రామకృష్ణ, అశోక్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ ఖాసీం ఖాద్రి ,33 జిల్లాల సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసిన జుక్కల్ మాల సంఘం నాయకులు

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 22 హైదరాబాద్ సోమాజిగూడలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో చోటుదక్కి రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన మైనింగ్ శాఖ మంత్రివర్యులుగా నియామకమైన సందర్భంగా డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని జుక్కల్ నియోజికవర్గ మాల సంఘం సభ్యులు కలిసి శాల్వతో సన్మానం చేసి ఫోటో ఫ్రేమ్ ని జ్ఞాపకగా ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ... పోచయ్య మాట్లాడుతూ...ఒక దళిత నాయకుడికి సముచిత స్థానం కల్పించిన రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సంఘం నాయకులు కలిసి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.